# ఆత్మకథ

## యలమంచిలి ఝాన్సీలక్ష్మి

"అవినీతిని నిర్మూలించాలి! అన్యాయాన్ని రూపుమాపాలి! అందర్నీ ఆ దేవుడే సృష్టించినపుడు—భోగభాగ్యాలు కూడా సమానంగానే పంచాలి" అని ఘాటుగా వుపన్యాసాలివ్వడమే గాకుండా గాంధీకి శిష్యుడిలా బ్రతికాడు రామారావు కాలేజీలో వున్నన్నాళ్ళూ.

తల్లీతండ్రీ కాదని మొత్తుకున్నా ఓ పేదయింటి పిల్లని పెళ్ళాడేశాడు కట్నం కానుకలేవీ అక్కర్లేదని.

అంతవరకూ కథల్లో హీరోల్లాగా బ్రతికాననుకున్నాడు. కొన్ని కష్టాలెదురైనా సినిమాల్లో మనుషుల మాదిరిగా గుండెధైర్యాన్ని చూపెట్టాడు-కానీ జీవితం చాలా పొడుగైనది. కథలా చెప్పినట్టు వినదు కూడా-రీలు రీలుకు మారే సినిమాలాగా క్షణక్షణానికీ మారిపోలేదు.

యమ్. ఏ. పాసైన రామారావు రైల్వే ఆఫీసులో చిన్న గుమాస్తాగా చేరాడు. ఎన్నో ప్రయత్నాలు విఫలమై కొంత ముడుపు చెల్లించిన తరువాతే—

ఉన్న రెండెకరాలూ కాస్త తిండి గింజల్ని అందిస్తూంటే 'ఆడపిల్ల పుట్టక పోతుందా-యీసారైనా' అని వరుసగా నలుగురు మగపిల్లల్ని కన్న తరువాత—భార్య సీతకి యిద్దరు ఆడపిల్లలు కవలల రూపంలో అతని జన్మం పునీతం చేశారు.

ఆ వుత్సాహంతో ఆరుగురి పిల్లల తండ్రి నన్న మాటే మరిచిపోయి ఎగిరి గంతులు వేశాడు.

ఆ చిన్న గుమాస్తా గిరి—మార్పూ చేర్పూ లేకుండా స్థిరమైపోయింది.

సీతకి ఆ సంసారాన్ని చూస్తోంటే అడవిలోకి పారిపోవాలన్పించసాగింది. రామారావుకి సీత మాట్లాడిస్తేనే భయంగా వుంది.

"ఏమండీ! రెండోవాడికి చొక్కాలు బొత్తిగా లేవు! ఈ నెలలో తీసుకువస్తారా?"

"చూద్దాం!" అంటాడు మంత్రిలాగా.



"చంటిదానికి పలక లేదు! ఒహటే గోల పెడుతోందండీ! బడికి పోతానని సుకొస్తారుగా!"

తలవూపి, ఇంకా ఎన్ని కోర్కెలు కోరుతుందోనన్న భయంతో. 'వైమై గుతోంది' అని చెప్పులు వేసుకుని బయ దేరి వెళ్తూంటే మళ్ళీ వెనగ్గా వచ్చి చెబు తోంది.

"మరిచిపోయానండోయ్! బియ్యం ఈ సాయంత్రానికే వున్నాయి! రేపటికి కావాలి. ఆ చేత్తోనే కూరగాయలూ, ఓ దారం రీలూ, నాలుగోవాడికో పెన్సిలూ" ఆ పైన ఏమేమి చెప్పిందో వినబడ లేదతనికి. ఎవరో వెనకనుండి తరుము తున్నట్లే వేగంగా ఆ వీధి మలుపు దాటే శాడు. ఆఫీసుకు వెళ్ళగానే ఆఫీసరు పిలి చాడు. గుండెలు చేతుల్లో పెట్టుకుని వెళ్ళాడు.

"చూడు రామారావ్! నువ్వు బాగా చదువుకున్నవాడివి: నీకు చెప్పనక్కర్లే దసలు! కానీ చెప్పకుండావుండలేను! నీ పాంటూ. షర్టూ చాలా పాతవై పోయాయి! షర్టు వెనుక చిరుగు స్పష్టంగా కన్పిస్తోంది. ఆఫీసుకెందరో వస్తారు! కాస్త నీట్‌గా డ్రెస్‌అప్ అయిరా! దట్సాల్ గోటు యువర్ సీట్!" అన్నాడు ఆఫీసరు.

అతనికి ఏడుపువచ్చింది. గొంతులోనే అణచుకుని నీరసంగా సీటుకి జేరగిల బడ్డాడు.

ఆ రోజునే పౌరుషంగా 'లోను'కి అప్లయిచేశాడు. చేతికి డబ్బు రాగానే హుషారుగా యింటికి వెళ్ళాడు.

"మావగారికి ఆయాసం ఎక్కువైపోయిం దండీ! కాస్త డాక్టర్ని పిలవండి" అన్నది భార్య.


డాక్టరు వచ్చేలోపలే అతని తండ్రి కన్ను మూశాడు. కర్మకాండలన్నీ 'లోను' పుణ్యమా అని ఘనంగానే ముగిసి పోయాయి. తన మురికి గుడ్డల్ని చూపి నవ్వుకున్నాడు విరక్తిగా.

భార్యకి కొత్త చీర లేనేలేదని తెలిపి విచారించాడు. పిల్లలు ఆ నాలుగు రోజులూ కడుపునిండా తిని కబుర్లాడుకుంటూంటే నవ్వొచ్చింది.

"పిల్లల్ని కన్నపుడు కడుపునిండా తిండి పెట్టకపోతే తప్పంతా నీదేనోయ్ రామారావ్! పెళ్ళానికి వంటినిండా బట్ట లివ్వలేని నీ బ్రతుకు వ్యర్థంరా! రాస్కెల్ పోషించలేని నీకు పిల్లల్ని కనడానికి హక్కు లేదురా! ఒరేయ్? రామారావ్! పోషించగలవాడే పెళ్ళి చేసుకోవాలి! నీ తాహతుకి మించి పిల్లల్ని సృష్టించావ్! వాళ్ళు తిండిలేక మాడిపోతున్నారు. చదువూసంధ్యాలేక అల్లరి వాళ్ళయి పోతున్నారు. అందుక్కారణం! నువ్వేరా! వెధవా! నువ్వో మామూలు మనిషివి! నీకు ఆదర్శాలూ, ఆశయాలూ వుండకూడదు! పెళ్ళాన్నీ పిల్లల్నీ సుఖ పెట్టలేని వాడికి వురిశిక్ష వెయ్యాలి? యస్! అదే సరైన శిక్ష."

ఆ రాత్రి అతని గుండెల్లో సంఘర్షణ జ్వాలలా మండిపోయింది.

మరునాడు ప్రొద్దెక్కి లేచాడు. ఇంట్లో ఏమీ లేదని భార్య చెప్పింది. విని నవ్వాడు పెద్దగా. అంతలో వడ్డీవ్యాపారి నరసయ్య




గారు వచ్చి సామాన్లయినా యిచ్చి బాకీ చెల్లించమన్నాడు. భార్య బ్రతిమాలింది. నాలుగురోజులు ఆగమని. ఆయన కాదు కూడదని పెద్దగా అరవసాగాడు.

"ఏయ్! మనిషీ! అరవకు. నీకక్కరపడే సామానంతా పట్టుకుపో! ఇంకా చాలక పోతే-ఇదుగో మా నాన్న కుక్కి మంచం చిరిగిన కోటూ-నా పాత పాంటూ అన్నీ బండి మీద తీసుకెళ్ళు! ఊ! త్వరగా! త్వరగా! నిమిషంలో అయిపోవాలి! కమాన్! ఆ! డార్లింగ్! సీతా! నువ్వూ పిల్లలూ కాస్త బయటకు వెళ్ళండి! ఇల్లు కూడా పీకి బండిమీద వేసేస్తాను! అప్పు తీరిపోతుంది! ఓ. కె. మిస్టర్ నరసయ్యా! కారీ ఆన్! నిలబడ్డావేమిటయ్యా! నాకో డిగ్రీ వుంది. యం. ఏ దాన్నికూడా పట్టుకుపో! కమాన్!" రామారావు పెద్దగా అరిచారు.

సీత అతని వైఖరి చూసి భయపడి పోయింది.

నరసయ్యగారూ ఖంగారుపడ్డాడేమో మళ్ళీ వస్తానంటూ వెళ్ళిపోయాడు!

"పూర్ మాన్! వెళ్ళిపోయాడేం! డార్లింగ్!"

"ఏమండీ! ఎందుకల్లా మాట్లాడుతున్నారు? ఒంట్లో బావుండ లేదా? ఒరేయ్ చంటీ, డాక్టర్ని పిలుచుకురారా!" సీతకు భయంతో దుఃఖం ఆగడంలేదు. ఆ మాట వినగానే, ఆమె ఏడుపు చూసి రామారావు విలన్‌లా నవ్వాడు.

"దట్సాల్‌రైట్! యాక్షన్ బావుంది. నిజంగా పతివ్రతవంటే నువ్వేనోయ్!

వే ఎండా తిండీ తిప్పలుంటే సావిత్రీ. దమయంతీ. ద్రౌపతీ ఏదో పెద్ద ఃవ్రతల్లా నటించేశారు. ఏనాడూ కడుపు ంపలేని మొగుణ్ణి యింకా ప్రేమిస్తున్న ు మనస్సు చాలా చాలా గొప్పదోయ్! ుయ్! దేవతల్లారా! ఓ ప్రపంచమా! మాడండి ఈవిడ నా భార్య. నేను ఆవిడకి ు సుఖాన్నీ యివ్వలేని బికారిని! ఈ రోజంతా పస్తు! అయినా నన్ను తిట్టదు! శపించదు! పైగా నాకోసం ఏడుస్తోంది! మీ దేవత లోకంలో యిలాంటి పతి వ్రతలు ఒక్కరంటే ఒక్కరున్నారా? లేరోయ్! లేరు! అదే నా గొప్ప! సారీ! నా సీత గొప్పతనం సారీ నా దేశం యొక్క గొప్పతనం."

అతని మాటలు వింటూంటే సీతకి భయం ముంచివేసింది.

"కాస్త మజ్జిగ తాగండి పైత్యం చేసిందేమో!" అంటూ గ్లాసు అందించింది.

"ఐవాంట్ విస్కీ! రమ్! ఓడ్కా! బ్రాందీ ఇలాంటి చచ్చురకం నీళ్ళు నా కక్కర్లేదోయ్! ఒరేయ్ బాయ్ ఎం.ఏ. రామారావ్! యమ్. ఏకి గుమాస్తా ఎం.ఏకి ఆఫీసరు రూంలో నుంచి ఓ విస్కీ సీసా పట్టుకురారా! టెల్ హిమ్ టు సెండ్ టు బాటిల్స్ వాడికి యింగ్లీషు రాదు-తెలుగులో ఏడువు! రెండే రెండు విస్కీ సీసాలు పంపమను లేకపోతే వాణ్ని నా ప్రమోషను వాడి బావమరిదికిచ్చిన వాణ్ని-వాడి డబ్బునీ వాణ్ని కాపాడే పై ఆఫీసర్నీ షూట్ చేసి పారేస్తానని చెప్పు! ఐ విల్ కిల్ దెమ్!

కమాన్! మైడియర్ యంగ్ గళ్! బ్రింగిమీ ఏ గన్ అర్ పిస్టల్! ఈ మనుషుల్లో రకరకాలున్నారు. ఎదుటివాడి రక్తాన్ని డబ్బుగా మార్చి దర్జా లొలికించే మా ఆఫీసరుల్లాంటి వాళ్ళని — సోమరిపోతుల్ని—చీడ పురుగుల్ని కాల్చి-భస్మం చేసి గంగలో కలిపేస్తాను? అరే! ముహూర్తం బావుంది - అమావాస్య!"

అతని నోటికి అడ్డే లేనట్లు మాట్లాడేస్తున్నాడు. సీత పైటకొంగు నోటి కడ్డం పెట్టుకుని నిశ్శబ్దంగా ఏడవసాగింది. పిల్లలందరూ భయం భయంగా చూస్తూ తల్లిని కావిలించుకుని నిలబడిపోయారు.

పక్కింటి వారబ్బాయిని పిలిచి డాక్టరికి కబురంపింది. డాక్టరు రాగానే రామారావు మర్యాద చేశాడు మామూలుగా వున్నట్లే.

"కొంచెం అప్‌సెట్ అయ్యారమ్మా! అదే మనసు స్థిమితంగా లేదు! రేపు ఓ సారి క్లినిక్‌కి తీసుకురా! చూద్దాం!" అన్నాడు డాక్టరు.


సీతకి తలమీద పిడుగుపడినట్లయిందా మాట వినగానే.

"సీతా! ఈ డాక్టరికి డబ్బు చేతిలో పడితేనే రోగం అంతు తెలుస్తుంది. మందు లివ్వాలని గుర్తుకొస్తుంది.

ఆఫ్టరాల్? వాళ్ళంతా డాక్టర్లోయ్! డబ్బు చూసిగానీ పెదవివిప్పని గొప్ప జ్ఞానులు!" అన్నాడు శాంతంగా.

"ఆయన అలాంటి వారు కాదులెండి! మీరు కాసేపు పడుకోండి!" సీత బ్రతిమాలింది. ఇంటి పైకప్పుకేసి చూస్తూ ఎప్పటికో కళ్ళు మూసుకున్నాడు.

ఉదయం లేవగానే ఎప్పటిలా సీతని




మాట్లాడించాడు. ఆమె గడిచిపోయిన రోజున అతని మాటలన్నీ గుర్తుచేద్దామనుకుంది. కానీ భయంతో ఆగిపోయింది.

బియ్యం అప్పు తెచ్చాననీ చెప్పలేదు. సాయంత్రానికి కావలసిన సామాన్లూ చెప్పలేదు. డాక్టరు అతని మనస్సు ప్రశాంతంగా వుండాలి అన్నాడు. అందుకే నిశ్శబ్దంగా వుండిపోయింది.

ఆఫీసుకి వెళ్ళొద్దని బ్రతిమాలింది. కానీ వినకుండా బయల్దేరాడు. వెళ్ళగానే ఆఫీసరు రూమ్‌లోకి వెళ్ళాడు - దర్జాగా కాలుమీద కాలు వేసుకుని కుర్చీలో కూర్చున్నాడు. అతడంతవరకు అలా ఏనాడూ ఆఫీసరు కుర్చీలో కూర్చుని ఎరుగడు కలలోకూడా.

పదిన్నర కాగానే ఆఫీసరు వచ్చాడు. తన సీట్లో కూర్చున్న రామారావుని చూసి ఘండిపోయాడు కోపంతో, ఆశ్చర్యంతో.

"కమాన్! మైడియర్ బోయ్! ఆఫీసుకి లేటుగా రావడం తప్పుగాదులే! మొన్న ఏదో సలహా యిచ్చావ్ చూడూ! అదే! బట్టలు కుట్టించెయ్యమన్నావ్! ఓ నాలుగు వందలిలా పారెయ్! రెండు సూట్లు కుట్టించాలి!" అంటూ విలాసంగా సిగరెట్ పొగ ఆఫీసరు ముఖంమీదికి వూదాడు.

"ఐసే-గెటవుట్!" అరిచాడు ఆఫీసరు.

"హుష్! అరవకు! కోపం నీకే కాదు! నాక్కూడా వస్తుంది! రామారావు యమ్.ఏ అని నీకు తెలుసా? వాడికి ప్రమోషన్ యిన్నేళ్ళనుంచీ రాకపోడానికిక్కారణం నువ్వేగదూ? అలాటపుడు నాక్కావలసిన డబ్బంతా నువ్వే యివ్వాలి! ఓకే?"

ఆఫీసరుకంతా చిత్రంగా వుంది. ఏనాడూ నోరెత్తని రామారావు అలా అతణ్ణి

నిలదీస్తోంటే ఊపిరాడ్డం లేదన్పించింది. ప్యూను రంగన్నని పిలిచాడు.

"రంగన్నా! రామారావుకి పిచ్చెక్కి నట్టుంది-రిక్షా పిలిచి యింటికిపంపించిరా!" అన్నాడు.

ఆఫీసులో వున్నవాళ్ళంతా లేచి వచ్చారు. రామారావు తన ధోరణిలో తానున్నాడు.

"ఫ్రెండ్స్! వినండి! ఈ ఆఫీసరుకి నేను పది విస్కీ సీసాలిచ్చాను! వెయ్యి రూపాయలు జేబులో పెట్టాను. అయినా ప్రమోష నివ్వనన్నాడు! ఈరకం దొంగలు రాక్షసులని తెలుసుకోండి. రంగన్నా! కమాన్! వాడింట్లో అంట్లు తోమకు. వాడి కాళ్ళు పట్టడం మానెయ్! నీ కష్టాన్నలా యీ మూర్ఖుడికి దానంచెయ్యగూడదోయ్!"

నలుగురూ వింటున్నా రన్న వూహలో ఆఫీసరు ముఖం తెల్లగా పాలి పోయింది. నుదురంతా చెమటతో తడిపి పోయింది. రామారావుని నలుగురైదుగురు పట్టి బలవంతాన రిక్షాలో కూర్చోబెట్టారు.

ఇల్లు చేరగానే సీతచూసి గుండెలు బాదుకోసాగింది — భయంతో—ఆందోళనతో—వెంటనే ఆ రిక్షాలోనే డాక్టరు దగ్గరికి తీసుకు వెళ్ళింది.

"పరిస్థితులు బాగా లేవనుకుంటాను. మీ యింట్లో. మనసు స్థిమితంగా లేదమ్మా! ఇక్కడ లాభంలేదు. విశాఖపట్టణం వెడితే మంచిది" అన్నాడు డాక్టరు.

"అయితే .. ఆయనకి పిచ్చా! డాక్టరుగారూ?" సీత ప్రాణా లరచేతిలో బెట్టుకుని అడిగింది.

డాక్టరు తల వూపాడు 'అవునని'. ఆమె గుండెలు పగిలిపోయాయి దుఃఖంతో ఎవర్ని నిందించాలో తెలియక తనను తానే తిట్టుకోసాగింది.

రానురాను రామారావు పిచ్చిధోరణి ఎక్కువై పోయింది. రోజులు గడవక పెద్దకొడుకురిక్షాతొక్కడం నేర్చుకున్నాడు. ఆ గుంటూర్లో అతని సంపాదనే కుటుంబానికి ఆధారమైంది. ఉన్న ఆస్థి అమ్మి అప్పులు తీర్చేసింది.

రామారావు వున్నట్లుండి ఓనాడు ఇల్లు వదిలి పారిపోయాడు. ఊరంతా తిరిగింది సీత - ఎక్కడా అతని జాడే లేదు-ఓగోడ మీద మాత్రం వ్రాశాడు—

"ఒరేయ్! మనిషీ! నీకంటే చెట్లూ, చేమలు నయంరా! చెట్లు ఆస్థులకోసం కురుక్షేత్రంలో యుద్ధం చేయలేదురా! చీమలు తోటి చీమల్ని చంపి నూకల్ని ఎత్తుకుపోవడం లేదోయ్!

నీకో భార్య, పిల్లలు, సంసారం, బాధ్యతలూ, ఎందుకురా ఇవన్నీ నువ్వు చదువుకున్నావా? ఏయ్ నిజంచెప్పు. ఓ.కె. ఏం చదివావ్? యమ్.ఏ. ఉద్యోగంవుందా? ఏ దేశంలో పుట్టావ్? గుమాస్తాగానే పుట్టి గుమాస్తాగానే చస్తావా? అందుక్కారణం నువ్వే యస్. నువ్వేరా! మూర్ఖుడా? పోషించలేని వాడివి పెళ్ళెందుకు చేసుకున్నావ్? ఆ. చెప్పరా మనిషీ. సరే పిల్లల్ని కన్నావ్ బావుంది మరి వాళ్ళకి తిండేదోయ్.

నీకు వుద్యోగం పెద్దది రాలేదా?కారణం ఎవరు? ఆఫీసరుగదూ? ఓ రిక్షా లాక్కపోయావా? రాత్రుళ్ళు? ఓహో! నీదేశంలో మనుషులకి అభిమానం జాస్తిగాబోలు. బ్రతకడానికి ఎన్నో మార్గాలున్నాయిరా. ఎన్నో మంచివి! తెలుసా! మరి నువ్వెందు



కలా గడ్డితింటావ్!

నీ పేరేమిటి? సత్యనారాయణా? హరిశ్చంద్రుడా? రామారావా? ఏవిటీ? అన్నీ నీపేర్లే. హ్హ హ్హ-!! ఎంత గొప్ప మోస గాడివిరా? నువ్వు.

పైకేమో మంచిదనం ముసుగూ?లోన ఎదుటివాడి పీకనులిమి రక్తం తాగడమా?

నాలుగు మేడలున్నా నా గుడిసె పీకి పారేసి సత్రం కట్టి - దాంట్లో ఓ బాబాని పెట్టి - గుడిగా మార్చేసెయ్. అదే హోటలయిపోతుంది. రాత్రంతా సారా పట్టించి పగలు ఒంటినిండా విభూది రాసుకుని, ఓ నాలుగు జడలు నెత్తి కంటించుకుని, రుద్రాక్షమాల మెళ్ళో వేసుకో! పేరు శంకరావతారులైన - సాంబశివ యోగి! ఓ.కే. ఓ చిన్న మాటరోయ్! ఈమధ్య బాబాలందరూ పట్టుబట్టలే వేసుకుంటున్నారు మరి! బూడిద రాసుకున్న నీవైపు ఎవరూ చూడరేమో! డన్‌లప్ పరుపుమీద కూర్చో! ఓవిమానం నీ వాకిట్లోవుంచుకో! ప్లేటు మార్చెయ్! నీ అదృష్టం చూడిక!

కాశీపట…

వాపికెక్కిన యోగేశ్వరుడున్నాడురా
చెప్పేవన్నీ చెయ్యడు బాబూ!
చేసినదేదీ చెప్పడు బాబూ!
దేవుడి పేరిట వెలసిన దెయ్యమై
రాముడి కథ చెబుతాడు!
రాక్షసుడై రాజ్యం చేస్తాడు!"

ఇదోయ్! మన దేశం! చదువు రాని వాళ్ళు. చదువులేనివాళ్ళు. ఉన్నా బ్రతక లేని వాళ్ళు. బాబాలు, మంత్రులు. మహ రాజుల్లా బ్రతికే శ్రీమంతులు, మేడలు. ఆ నీడన రోజూ పడిపోయే గుడిసెలు. ఆ గుడిసెల్లో ఎన్నో ఆకారాలు, అందులో గుండెలు, ఆ గుండెల్లో బాధలూ భయాలూ, ద్వేషాలూ, పిచ్చి, కక్ష, దయాధర్మాలు. నాకీ దేశం మీద అందుకే యింత మమకారం ఇది నాకు స్వర్గం— నా ఆత్మకథ వింటారు నా వాళ్ళంతా ఎందుకు వినరూ నేనువాళ్ళమనిషినేగా—

నిజం!! నేను ....మనిషినేనా?"

లోకానికి శుభాకాంక్షలతో రామారావు.

చదువుతూంటే సీతకి …